www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 19 ఏప్రిల్ 2023
5



కోనసీమ

మహిళా సమ్మాన్ సేవింగ్స్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మండపేట

స్థానిక పోస్టల్ కార్యాలయంలో మంగళవారం మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీమ్ పోస్టర్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పాల్గొని మాట్లాడుతూ పోస్టల్ పథకాలను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళా సమ్మాన్ సేవింగ్స్ ఖాతాను మహిళలు, వారి సంరక్షణలోని మైనర్ బాలికలకు తెరవ వచ్చునన్నారు. ఖాతా కాల వ్యవధి 2 సంవత్సరాలు కాగా రూ.1,000 నుంచి రూ.2 లక్షల వరకు డిపాజిట్ చేసుకోవచ్చునని, ఈ డిపాజిట్లపై 7.5 శాతం వడ్డీ వస్తుందన్నారు. అనంతరం పథకం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు ఖాతా పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మలసాని సీతా మహాలక్ష్మీ అప్పన్న, మొండి భవాని మురళి, వార్డ్ ఇంచార్జ్ కొప్పిరెడ్డి పద్మావతి, పోస్టల్ ఉద్యోగులు కొండపల్లి సూర్యనారాయణ, టీ పుల్లేశ్వరావు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ధాన్యం కొనుగోలు

- జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్ర

ప్రజాశక్తి-యంత్రాంగం

రెవెన్యూ, వ్యవసాయ శాఖ సమన్వయంతో పనిచేస్తూ పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. మంగళవారం జిల్లాలో పలుచోట్ల రైతు భరోసా కేంద్రాలను ఆయన పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. **మండపేట** మంగళవారం మండపేట, ఆత్రేయపురం, రామచంద్రపురం మండలాల్లోని ఏడిద, చోడవరం, ఆత్రేయపురం గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను జిల్లా అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. తేమశాతం 17, ఎఫ్ఎ క్యూ ప్రకారం ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించడం, కనీస మద్దతు ధర, ధాన్యం సేకరణకు రైతు భరోసా కేంద్రంలో అందు బాటులో ఉన్న సౌకర్యాలను రైతులకు అవగాహన కల్పించాలన్నారు. దళారులు, మధ్య వర్తుల ప్రమేయం లేకుండా రైతు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర లభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించిందని ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గోనె సంచులు సరఫరా, ధాన్యం యొక్క నాణ్యత ప్రమాణాలు పరిశీలన, రవాణా సదుపాయాలు, బ్యాంక్ గ్యారంటీలు వంటి అంశాలలో పటిష్టమైన చర్యలు సిబ్బంది సమ న్వయంతో చేపడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వ హించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ. పాపారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కె.తులసి, జిల్లా వ్యవసాయ అధికారి కె.నాగేశ్వరరావు, తహశీల్దార్లు తేజేశ్వరరావు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు. **రామచంద్రపురం** ఆరుగాలం శ్రమించి పండించిన రబీ ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు విక్రయించుకునేందుకు వీలుగా రైతు భరోసా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తారని జెసి ధ్యానచంద్ర అన్నారు. రామచంద్రపురం మండలం చోడవరం లో గల ఆర్‌బికెల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయి లో సిబ్బంది అంతా సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకర ణప్రక్రియ పారదర్శకంగా, సజావుగా సాగేలా చూడాలని సూచించారు. **ఆత్రేయపురం** రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కల్లాల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు జిల్లా జెసి ధ్యానచంద్ర అన్నారు మంగళవారం ఆయన మండలంలోని లొల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు సిబ్బంది అంతా రైతులు అందు బాటులో ఉంటూ వారికి ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా ధాన్యం కొనుగోలు చేయాలని దానికి అవసరమైన గోని సంచులు అందుబాటులో ఉంచాలన్నారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ దాల్వా వరి 55 నుంచి 60 బస్తాల వరకు దిగుబడి వస్తుందని, 45 బస్తాలే అధికారులు కొనుగోలు చేస్తున్నారని 55 బస్తాల వరకు కొనుగోలు చేయాలని జెసికి విన్నవించుకున్నారు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు **ఉప్పలగుప్తం** దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు కోరారు.భీమనపల్లిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఎస్.యానాం, ఎన్.కొత్తపల్లి మినహా మండలంలోని 14 ఆర్ బి కె లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి తెలిపారు.



ఏడిదలో సిబ్బందితో మాట్లాడుతున్న జెసి ధ్యానచంద్ర

కేంద్ర ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆండ్ర మాల్యాద్రి
- సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆండ్ర మాల్యాద్రి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఈనెల 14వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టారు. అందులో భాగంగా మంగళవారం ముమ్మిడివరం మండలం బాలయోగి కాలనీ కొండాలమ్మ చింత, పోలీస్ స్టేషన్ సెంటర్ మిడిగా బళ్ళ గేటు సెంటర్ మీదుగా ప్రచార భేరి ప్రచార యాత్ర తదితర ప్రాంతాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్రం మాల్యాద్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ నిరంకుశంగా అణచివేస్తున్నా రన్నారు. ఉమ్మడి సంపదగా ఉన్న బ్యాంకుల్ని, మనం కట్టిన పన్నులతో నిర్మించిన ప్రభుత్వ రంగ పరిశ్రమల్ని, ఓడరేవుల్ని, వ్యవసాయాన్ని సైతం కార్పొరేట్లకు కేంద్ర ప్రభుత్వం ధారాదత్తం చేస్తోందన్నారు. కేంద్రం అండదండలతో అదానీ ఏ విధంగా ప్రపంచాన్ని మోసం చేసి రూ.లక్షల కోట్లు కొల్లగొట్టాడో హిండెన్ బర్గ్ నివేదిక బట్టబయలు చేసిందన్నారు. దేశంలోని అడవులను, భూములను, విద్యుత్తు ప్రాజెక్టులను, గనులను కార్పొరేట్లకు కేంద్రం అక్రమంగా కట్టబెట్టడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు, సామాన్య ప్రజలకు అండగా ఉండడం పోయి వారిమీదే మోయలేనంత భారాలను మోపుతోందన్నారు. గ్రామీణ పేదలకు ప్రాణాధారంగా ఉన్న ఉపాధిహామీ పథకాన్ని సైతం కేంద్రం ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. దళిత, గిరిజన ప్రజలు సంక్షేమానికి, సామాజిక న్యాయానికి దూరమైపోతున్నారన్నారు. రాజ్యాంగానికి మూల స్తంభాలుగా ఉన్న ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం వంటి గొప్ప విలువలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను దివాళా తీయిస్తోందన్నారు. కౌలు రైతుల్ని అసలు గుర్తించడమే లేదన్నారు. సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగి ప్రజలమీద విద్యుత్తు స్మార్ట్ మీటర్లను, అధిక భారాలను రాష్ట్ర ప్రభుత్వం మోపిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో దేశంలో, రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల నుంచి బైట పడడానికి ప్రజానీకమే ఉద్యమించాలన్నారు. అటువంటి మహోద్యమాన్ని నిర్మించడానికి వామపక్ష పార్టీలైన సిపిఎం, సిపిఐ ముందుకొస్తున్నాయన్నారు. కేంద్ర ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామన్నారు. ఊరూరా జరిగే పాదయాత్రలను, ప్రచార సభలను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుదే దుర్గాప్రసాద్, మండల కార్యదర్శి సకిలే సూర్యనారాయణ, పాము బాలయ్య, దొమ్మటి వీరరాఘవులు, యు.ప్రసాద్, జనార్దన్ రావు, లక్ష్మణస్వామి, వెంకటేష్ ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆండ్ర మాల్యాద్రి, చిత్రంలో కారెం వెంకటేశ్వరరావు , నాయకులు

ప్రచార భేరి ని జయప్రదం చేయాలని పిలుపు

అమలాపురం కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచా భేరిని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. అందు లో భాగంగా మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యా లయం లో ఉమ్మడి సమావేశం జరిగింది. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆండ్ర మాల్యాద్రి, డేగ ప్రభాకర్ లు మాట్లాడుతూ ప్రతి వ్యక్తీ గొం తెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమ యమి ద న్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు పి.వసంత కుమార్, దేవ రాజేంద్ర ప్రసాద్, సకిలే సూర్యనారాయణ, పెద్దిరెడ్డి రాము, మోకాశ్రీను, కె.రామకృష్ణ, వి.శ్యామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం వేగవంతం

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారాన్ని వేగవంతంచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు జిల్లా యంత్రాంగానికి సూచించారు. మంగళవారం అమరావతి నుంచి రియల్ టైం గవర్నెన్స్ బంద సభ్యురాలు సజన్ దత్ వెలినేని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఐదు జిల్లాల డిఆర్ఒలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్పందన కెపాసిటీ బిల్డింగ్ పై అవ గాహన పెంపొందించారు. ఐదు జిల్లాల అధికారులకు సందేహాలను ఆమె ఈ సందర్భంగా నివత్తి చేశారు.
ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా యంత్రాంగాన్ని ఉద్దేశించి డిఆర్ఒ మాట్లాడుతూ స్పందన నిర్వహణ బలోపేతానికి అన్ని చర్యలు ఆన్లైన్ ప్రక్రియకు అను గుణంగా చేపట్టి అర్జీదారునికి సంతప్తి స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలన్నారు. స్పందన నమోదు, భౌతిక విచారణ, డాక్యుమెంట్లు అప్లోడ్ ,పరిష్కార నివేదిక ఫొటోలు అప్లోడ్, గ్రీవెన్స్ క్వాలిటీ అసెస్మెంట్, డాష్ బోర్డు వర్క్ సీటు నిర్వహణ తప్పుడు ఎన్‌రోల్‌మెంట్ ఇన్ కంప్లీట్, జ్యూరీస్ డిక్షన్ మార్పు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఒకసారి సమర్పించిన దరఖాస్తు మరల రీఓపెన్ కాకుండా చేపట్టాల్సిన చర్యలను విశదీకరించారు. అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణం గా విచారించి ప్రాపర్ ఎండార్స్‌మెంట్ ద్వారా పరిష్కారం అర్జీదారుడు సంతప్తి చెందే స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలన్నారు. ప్రతి అధికారి స్పందన ఫిర్యాదుల పరిష్కార సర్వే పూర్తి అవగాహన పెంపొందించుకుని కచ్చితత్వం, స్పష్టతతో రీఓపెన్ కు ఆస్కారం లేకుండా సంతప్తికర స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాల్సిన ఆవశ్యకత ఉందని ఆయ న స్పష్టం చేశారు. లేనిపక్షంలో ఆడిట్ టీం ఆయా దరఖాస్తులను మరలా రీ ఓపెన్ చేసే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వేశ్వరరావు, డివిజనల్ అభివద్ధి అధికారి విజయ దాస్, గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి భీమేశ్వరరావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు

ఘనంగా హైస్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి -మామిడికుదురు(పి.గన్నవరం)

ఆర్.ఏనుగుపల్లి హైస్కూల్ వార్షికోత్సవం హెచ్ఎం బి.చిరంజీవిరావు అధ్యక్షతన మంగళవారం ఘనంగా జరిగింది. ముందుగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన విశాఖ స్టీల్ ప్లాంట్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎన్.కె.సత్యం, తహశీల్దార్ ఠాగూర్, ఎంఇఒ కె.హెలీస్ ప్రసంగించారు. విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి. సర్పంచ్ పార్వతీ శివ రామన్, ఎంపిటిసి సభ్యు రాలు వై.విజయ లక్ష్మి నాగేశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ సిహెచ్.శ్రీ రామ శెట్టి, తదితరులు పాల్గొన్నారు.



వివిధ వేషధారణల్లో విద్యార్థులు



నివాళులర్పిస్తున్న సర్పంచ్ శ్రీ దుర్గ, నాయకులు

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ అన్నారు.గొల్లవిల్లి పంచా యతీ ఇందిరానగర్ లో బుధవారం అంబేద్కర్ జయంతి నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ శ్రీదుర్గ, వార్డు సభ్యులు పరమట సత్యనారాయణ, జినిపే మహాలక్ష్మి, మాజీ సర్పంచ్ అరిగెల నానాజీ, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

మండల బిసి సెల్ అధ్యక్షునికి అభినందన

ప్రజాశక్తి - ఆలమూరు

మండల బిసి సెల్ అధ్యక్షునిగా మడికికి చెందిన చెలబోయిన సింహాచలం వాడపాలెంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సింహాచలాన్ని ఆయన అభినందించి సత్కరించారు. మంగళవారం సింహాచలం మడికిలో విలేకరులతో మాట్లాడుతూ తనకు సహకరించిన టిడిపి నాయకులు ఒంటిపల్లి సతీష్, రామానుజుల శేషయ్య, ఈదల నల్లబాబు, కేతా శ్రీను, ఈదల సత్తిబాబు, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

స్వాతంత్ర్య లక్ష్యానికి విరుద్ధంగా విద్యారంగంలో మార్పులు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

భారత స్వాతంత్ర్య లక్ష్యానికి విరుద్ధంగా విద్యారంగంలో కేంద్ర ప్రభుత్వం మార్పులు తీసుకొచ్చి వ్యవస్థను నాశనం చేస్తుందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జి అన్నారు. జ్యోతిరావ్ పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జిల్లా స్థాయి జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం అంగర గ్రామం వచ్చారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి డి.వి.రాఘవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. జ్యోతిబసులు, జిల్లా అసోసియేట్ సభ్యులు పి.సురేంద్ర, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జువ్వల శ్రీనివాస్, ఇల్లూరు సూరిబాబులతో కలిసి వారు విలేకరులతో ఎన్.వెంకటేశ్వర్లు, ఎంఎల్‌సి షేక్ సాబ్జి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తన మతపరమైన అజెండాను అమలు చేస్తున్న నేపథ్యంలో భారత రాజ్యాంగ మౌళిక లక్ష్యమైన లౌకికతత్వం విస్మరించబడుతోందన్నారు. విద్యారంగంలో ప్రయివేటీకరణ పెరుగుతుండటం భవిష్యత్ తరాల వారికి విద్య అందని ద్రాక్షగా మారుతుందన్నారు. జిడిపిలో 2 శాతం శాస్త్ర సాంకేతిక రంగానికి ఖర్చు చేయమని తాము అడుగుతున్నప్పటికీ కేంద్రం కేవలం 0.2 శాతంమాత్రమే ఖర్చు చేస్తోందన్నారు. విద్యా, మేథావి రంగాలతో ఎలాంటి చర్చలు జరపకుండా సిలబస్‌లో మహనీయుల చరిత్రలను, చారిత్రక వీరగాథలను తొలగిస్తూ మత చాందస చాప్టర్లను పొందుపర్చడం భవిష్యత్ తరాలకు ప్రమాదమన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 2004 నుంచి అమలులో ఉన్న సిపిఎస్‌ను రద్దు చేయడంపై, సిపిఎస్‌ను పునరుద్ధరించే వరకూ పోరాడతామన్నారు. పాత పింఛను పథకం అమలు వల్ల ఉపాధ్యాయుల ఆర్థిక శక్తి ప్రభుత్వ రంగంలోనే ఉంటుందన్నారు. సిపిఎస్‌ విధానం రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలన్నారు. రాష్ట్రంలో డిఎస్‌సి నోటిఫికేషన్ లేకపోవడంతో నిరుద్యోగులు నిరుత్సాహంతో ఉన్నారన్నారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. విద్యారంగం పరిరక్షణ కోసం యుటిఎఫ్ సంఘం పోరాటం, పిడిఎఫ్ ఎంఎల్‌సి కషి కారణంగా పలు విజయాలను సాధించగలిగామన్నారు. అయినప్పటికీ ఎప్పటికప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలపై పోరు కొనసాగిస్తామని వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు

మసీదు స్థల వివాదానికి తెర

ప్రజాశక్తి-మండపేట

స్థానిక కలువపువ్వు సెంటర్ లోని జామియా మసీదు స్థల వివాదం మంగళవారం తెరపడింది. మున్సిపల్ కార్యాలయంలో ఎంఎల్‌సి తోట ఆధ్వర్యంలో మసీదు పెద్దలు, వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్, దుకాణ యజమానులు, మున్సిపల్ కమిషనర్, పోలీసులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో మసీదు స్థల వివాదంపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పట్టణంలో 72 ఎకరాల గ్రామ కంఠంలో మసీదు ఉందన్నారు. వివాద స్థలం మున్నీషా పేరుమీద 1975లో రిజిస్ట్రేషన్ జరిగిందని ఆ స్థలాన్ని 1993లో జొన్నల వెంకటేశ్వర రావు కొనుగోలు చేశారన్నారు. 2013లో మున్సిపాలిటీకి దుకాణ యజమానులకు జరిగిన కోర్టు వ్యాజ్యంలో యజమాని ఓనర్షిప్ డిక్లేర్ చేస్తూ కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఇదిలా ఉండగా దూకాణాల రీ కనస్ట్రక్షన్ లో భాగంగా ప్లాన్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు దుకాణ యజమా నులు చేసుకున్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసు కున్న ప్రతి ఒక్కరికీ ప్లాన్ ఇవ్వడం జరుగుతుందని కమిషనర్ రామ్ కుమా ర్ అన్నారు. చర్చల అనంతరం మసీ దుకు దారి ఇచ్చేందుకు దుకాణ యజ మానులు అంగీకరి ంచడంతో స్థల వివాదానికి తెరపడింది.



స్థలం వివాదంపై చర్చిస్తున్న దృశ్యం

వైసిపి ప్రభుత్వంపై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

ప్రజాశక్తి-మండపేట

వైసిపి ప్రభుత్వం, నాయకులపై టిడిపి, జనసేన నాయకులు వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, గ్రామ వైసిపి కన్వీనర్ పలివెల సుధాకర్, జెడ్‌పిటిసి సభ్యుడు కురుపూడి భవాని, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు అన్నారు. ఏడిదలో సర్పంచ్ ఆశీర్వాదం నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామంలో ఎటువంటి అభివద్ధి జరగలేదన్నారు. ప్రస్తుతం ఎంఎల్‌సి తోట ఆధ్వర్యంలో గ్రామం అభివద్ధి బాటలో పయనిస్తుందన్నారు. ఎంఎల్‌సి తోట బిసి వ్యతిరేకి కాదన్నారు. ఎస్‌సి, ఎస్‌టి బిసిలకు వైసిపి ప్రభుత్వం సముచిత న్యాయం కల్పిస్తుందన్నారు. కుల, మత, వర్గ బేధాలు చూడకుండా నియోజకవర్గ ప్రజలందరికీ ఎంఎల్‌సి తోట ఆధ్వర్యంలో సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రామిశెట్టి శ్రీహరి, ఎంపిటిసి సభ్యురాలు తాతపూడి ఉషా, వైసిపి నాయకులు కురుపుడు వెంకటేశ్వరరావు, చంద్రమళ్ల బులివీర్రాజు, చిలుకూరు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ భీమేశ్వ రుని ఆలయం వెనుక గల డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని మంత్రి చెల్లు బోయిన వేణు గోపాల కృష్ణ ను గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ కోరారు. ద్రాక్షారామ విచ్చేసిన మంత్రితో సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గ్రామం మధ్యలో గల డంపింగ్ యార్డ్ వల్ల అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. నిత్యం దుర్వాసనతో పరిసర ప్రాంతాల ప్రజలకు ఇక్కట్లు పడుతున్నారని, వర్షా కాలంలో సమస్య మరింత దారుణంగా ఉంటుందని మంత్రికి వివరించారు .దీనిపై మంత్రి వేణు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ స్మశానం ఒకేచోట కాకుండా డంపింగ్ యార్డ్ వేరే చోటికి తరలించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని గ్రామ కార్యదర్శికి సూచించారు. ఆదే విధంగా ద్రాక్షారామ సంత మార్కెట్ అస్తవ్యస్తం గా ఉందని దీనిని అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు మార్కెట్ అభివద్ధికి నిధులు మంజూరు అయినట్లు ఆయన వివరించారు. దీనితో పాటు గా పూసల వర్తకులు మంత్రిని కలిసి కమ్యూనిటీ భవనం అడిగారని దీనిని త్వరలో మంజూరు చేస్తామన్నారు. మంత్రి పూసల వర్తకులను కలిసి మాట్లాడారు. ఆయన వెంట మండల ఉపాధ్యక్షులు శాఖా బాబీ, కొత్తపల్లి రాంబాబు, గ్రామ వార్డు సభ్యులు, ద్రాక్షారామ ఎస్ఐ బి.వినోద్ తదితరులు పాల్గొన్నారు.



డంపింగ్ యార్డ్ పరిశీలిస్తున్న మంత్రి వేణు

మొక్కలు నాటేందుకు ఒప్పందం

ప్రజాశక్తి-అమలాపురం

కెయిర్న్ ఆయిల్, ప్రైవేట్ చమురు గ్యాస్ అన్వేషణ ఉత్పత్తి సంస్థ వేదాంత గ్రూప్ మొక్కలు నాటేందుకు రాజస్థాన్, గుజరాత్, ఎపి ప్రభుత్వాలతో మంగళవారం ఒప్పందం చేసుకుందని ఆయా సంస్థల యాజమాన్యాలు తెలిపారు. దీనికి సంబంధించి మూడు వేర్వేరు అవగాహన ఒప్పందాలపై సంతకం చేసినట్లు యాజమాన్యాలు తెలిపాయి. మొక్కలను సామూహికంగా నాటడం ద్వారా జీవవైవిధ్య పరిరక్షణ కోసం వారి జిల్లా పరిపాలనలతో పాటు, మాస్ ప్లాంటేషన్ ద్వారా సంగ్రహించబడిన కార్బన్ 4,500 భారతీయ గృహాలను విద్యుదీకరించడానికి అవసరమైన ఉద్గారాలకు సమానం అని యాజమాన్యాలు తెలిపాయి.

కార్టూన్ 'నిజం'



ఇక్కడ మన భాష వాడితే.. మనకు జరిమానాలు..!!

వివేకానందలో అత్యాధునిక బోధన

ప్రజాశక్తి-రామచంద్రపురం

అత్యాధునిక ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే తమ లక్ష్యమని వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ సరోజిని తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 31 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో పాఠశాలను నడుపుతున్నామని చెప్పారు. విశాలమైన కంప్యూటర్ ల్యాబ్స్, మ్యాథ్స్ ల్యాబ్స్, డిజిటల్ తరగతి గదులు, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, కమ్యూనికేషన్, కోడింగ్ క్లబ్ శిక్షణతో విద్యార్థులను నైపుణ్యంతో తీర్చిదిద్దుతున్నట్టు చెప్పారు.

గోడిలంక సర్పంచ్ నిరసన

ప్రజాశక్తి-అమలాపురం

అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు తమను అగౌరపరుస్తున్నారని, ప్రొటోకాల్ పాటించడం లేదని జనసేన పార్టీకి చెందిన గోడిలంక సర్పంచ్ చిట్నీడి శ్రీదేవి అల్లవరం ఎంపిడిఒ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన తెలిపారు. అల్లవరం మండలంలో గోడిలంక మహిళా సర్పంచ్ చిట్నీడి శ్రీదేవి గత పంచాయతీ ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున గెలిచారు. అయితే గెలిచిన నాటి నుంచి గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు తమను అగౌరపరుస్తున్నారని ప్రొటోకాల్ పాటించడం లేదన్నారు. అల్లవరం మండల ఎంపిడిఒ కార్యాలయం వద్ద తమ అనుచరులతో కలిసి ఆమె నిరసన తెలిపి ఆనంతరం ఎంపిడిఒకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమెకు మద్దతుగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శెట్టి బత్తుల రాజబాబు, నాయకులు కంచిపల్లి అబ్బుల తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌కు అండగా నిలవాలి

ప్రజాశక్తి-అమలాపురం

మోడీ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి పైన కాంగ్రెస్ నేత రాహూల్ గాంధీకి దేశ ప్రజలు రాహూల్ గాంధీ వెంట కొట్లాదిగా అండగా నిలవాలని ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కోరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కామన ప్రభాకర రావు అధ్యక్షతన మంగళవారం జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట జై భారత్ సత్యాగ్రహ దీక్ష జరిగింది. వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ మాట్లడుతూ గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిందని, రాహూల్ గాంధీ కి అండగా కోనసీమ జిల్లా ప్రజలు నిలవాలని కోరారు. ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, ఎపిసిసి కోఆర్డినేటర్ కమిటీ నాయకులు కెబిఆర్.నాయుడు పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి తదితరులు పాల్గొన్నారు.



మండపేట రాయల్ పెట్రోల్ బంకులో డెమో నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-అమలాపురం

ఫైర్ సర్వీస్ వీక్ లో భాగంగా మంగళవారం అమలాపురం అగ్ని మాపక కేంద్రాధికారి మురళి కొండబాబు ఆధ్వర్యంలో సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణ, అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పట్టణంలో గల పెట్రోల్ బంకులు, గ్యాస్ గొడౌన్ లు యందు వివిధ అగ్ని ప్రమాదాల నివారణ, ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పై ప్రదర్శనలు చేసి స్టాఫ్ కి మేనేజ్‌మెంట్‌కు అవగాహన కల్పించారు. **మండపేట** అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని మండపేట అగ్నిప్రమాపక అధికారి జె. హనుమంతరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక సీతారామ కల్యాణమండపం ఆవరణలో హెచ్‌పి గ్యాస్ డెలివరీ బాయ్స్, పెట్రోల్ బంకుల్లో పనిచేసే సిబ్బంది పరిసర ప్రాంత ప్రజలకు అగ్ని ప్రమాదాలు, ఇళ్లల్లో వాడే గ్యాస్ వినియోగం తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్ చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది వి.సుబ్రహ్మణ్యం, పిఎస్ వెంకటరెడ్డి, ఎవి.ప్రసాద్, పివై.సుధాకర్, జిజిఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిములకు నిత్యావసరాల అందజేత

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలో జామియా మసీదులో పేద ముస్లింలకు సంఘ పెద్దలు నిత్యావసర సరుకులు ఏర్పాటు చేశారు. వీటిని రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మంగళవారంఅందజేశారు. మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మైనార్టీలకు ప్రభుత్వం అన్ని విధాలు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ చైర్మన్ చింతపల్లి నాగేశ్వరరావు, పలువురు కౌన్సిలర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



డాక్టరేట్లు అందజేస్తున్న దృశ్యం

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు నారాయణ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ షకీన ప్రశాంత్ పాల్గొని గ్రాడ్యుషన్ డే ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పిహెచ్‌డి వంటి ఉన్నత చదువులు చదివిన వారికి ఇచ్చే గౌరవ డాక్టరేట్ తరహాలో ఎల్ కె జీ నుండి ఐదవ తరగతి చదివే విద్యార్థులచే గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం విద్యార్థులకు గొప్ప అనుభూతిని ఇస్తుందని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు గ్రాడ్యుయేషన్ దుస్తులు, క్యాపులు ధరించి పాఠశాల ప్రాంగణంలో చేసిన మార్ష్ పాస్ట్ ఆకర్షణగా నిలిచింది. అనంతరం జోనల్ ఎజిఎం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులచే గ్రాడ్యుయేషన్ డే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జోనల్ ఎజిఎం శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపల్ విశ్వనాథం, ప్రైమరీ కోఆర్డినేటర్ నవీన్, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ ప్రియా, వైస్ ప్రిన్సిపల్ శేఖర్ బాబు, స్పుబ్బలక్ష్మి ఏవో తోరం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వృద్ధుని ఆత్మహత్య

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం మాధవపట్నం రైల్వే గేటు వద్ద మంగళవారం గురువారం జగ్గంపేటకు చెందిన మేడిశెట్టి ప్రకాశరావు (65) అనే వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. క్యాన్సర్ వ్యాధితో జీవించడం కష్టతరమని భావించి, కుటుంబీకుల కష్టాలను చూడలేక ప్రకాశ రావు రైల్వే గేటు వద్ద ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసును కాకినాడ రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఫోటోరైటప్:

ఉరేసుకుని వ్యక్తి బలవన్మరణం

ప్రజాశక్తి -యానాం

యానాం పట్టణపరిధిలో ఓ వ్యక్తి సోమవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఎస్సై శేరు నూకరాజు తెలిపారు. పట్టణపరిధిలోని సిద్ధార్థనగర్ లో నివాసం ఉంటున్న పేరాబత్తుల రాము (38) అనే వ్యక్తి స్థానిక మట్టాగార్డెన్స్ బ్లడ్ బ్యాంక్ రోడ్డులో మెడకు తాడు బిగించుకుని ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. మంగళవారం స్థానికులు సమాచారం అందించడంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం స్థానిక జిజిహెచకు తరలించారన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సివుందని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు.



కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

400 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు బాప్టిస్ట్ చర్చిలో క్రీమ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ దొమ్మేటి వసంతరావు, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పిఠాపురం సిఎంసి కంటి ఆసుపత్రి వైద్యులు 400 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ళజోళ్లుఅందజేశారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తించి పిఠాపురం ఆసుపత్రిలో చికిత్సకు ఎంపిక చేసినట్టు నిర్వాహకులు సామ్యూల్ సాగర్ తెలిపారు.

జగనన్న కంటి వెలుగు పరీక్షలు

ప్రజాశక్తి - కరప

కరప చిరంజీవి కల్యాణ మండపంలో మంగళవారం గ్రామసర్పంచ్ సాదె ఆశాజ్యోతి లోహిదాస్ జగనన్న కంటి వెలుగు శిబిరం ప్రారంభించారు. 60ఏళ్ల నిండిన వృద్ధులకు కరప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస నాయక్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సురేఖ నాగలక్ష్మి 45 మందికి కంటిపరీక్షలు నిర్వహించారు. వీరిలో 36 మందికి కళ్లజోళ్లుఅవసరమని గుర్తించారు. వారందరికీ కళ్లజోళ్ల ఆశావర్కరు ఇంటికి తెచ్చి ఇస్తారని డాక్టర్ తెలిపారు. సిహెచ్ఒ కుమారి, పిహెచ్ఎన్ బాలామణి, హెచ్ వి,సత్యనారాయమ్మ, ఎంఎల్‌హెచ్‌పి రెహనాబేగమ్, ఆశావర్కర్లు రెడ్డి వెంకటలక్ష్మి, వై.వి. అనంతలక్ష్మి, ఆచంట వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



అల్లిపూడి దళితవాడలో షటిల్ కోర్టుకు వేయించిన గ్రావెల్

దళితవాడల్లో క్రీడా మైదానాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - కోటనందూరు

దళిత వాడల్లో క్రీడమైన క్రీడా మైదానాల అభివద్ధికి ప్రభుత్వం కషి చేస్తుందని మండల కో ఆప్షన్ సభ్యులు జగటాల కోట సత్తిబాబు అన్నారు. మంగళవారం నాడు అల్లిపూడి గ్రామంలో దళిత వాడలో ఉన్న షటిల్ క్రీడ మైదానం అధ్వానంగా ఉండడం చూసి తన సొంత నిధులతో క్రీడామైదానం అభివృద్ధికి గ్రావిల్ వేయించారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ కోట నందూరు మండల పరిధిలో దళితవాడలో 15 ఉన్నాయని, ఆయా గ్రామాల్లో వాలీబాల్, షటిల్ కబడి క్రీడలను ఎక్కువగా ఆడతారని అన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న క్రీడా మైదానాలకు అభివృద్ధి పరచడానికి ఎంపిపి ఎల్ శ్రీనివాస్, రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా దృష్టికి తీసుకువెళ్లి క్రీడ మైదానాల అభివృద్ధికి నిధులు కేటాయించే విధంగా చర్యలు పడతామని క్రీడాకారులకు హామీ ఇచ్చారు. దళిత వాడలో ఉన్న షటిల్ కోర్టుకు మండల కో ఆప్షన్స్ సభ్యులు కోట సత్తిబాబు తన సొంత నిధులతో గ్రావిల్ వేయించడంపై క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు.



శివరామ నాయకర్‌కు నివాళులర్పిస్తున్న కార్తీక్ నాయకర్, ఉపాధ్యాయులు

ఆదర్శనీయుడు శివరామ నాయకర్

ప్రజాశక్తి - కాకినాడ

ఆదర్శనీయుడు కీ.శే. మల్లాడి శివరామ నాయకర్ అని పలువురు వక్తలు అన్నారు. శివరామనాయకర్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఎమ్.ఎస్.ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సభ నిర్వహించారు. శివరామ నాయకర్ చిత్రపటానికి ఆయన కుమారుడు ఎమ్.ఎస్.ఎన్ చారిటీస్ చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త మల్లాడి కార్తీక్ నాయకర్ పూలమాల వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో హెచ్ఎం ఎం.ఎస్.సుబ్రహ్మణ్యం, పొన్నమండ విజయ కుమార్, హెూతా చంద్రమౌళి, ఉపాధ్యాయులు ఎమ్.వి.ఎస్ రామకష్ణ, బి.సంపత్ కుమార్, కేసరి శ్రీనివాస రావు, జి.శ్రీనివాస్, సి.హెచ్ శ్రీహరి రావు నాయుడు, పి.ధనలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

యానాం వార్తలు



చైర్మన్ గోపాలకష్ణకి విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు చేస్తున్న స్థానికులు

విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గ పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు మంగళవారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో పుదుచ్చేరి కన్జ్యూమర్ గ్రీవెన్స్ సెస్ రీడ్రెస్సల్ ఫోరమ్ ధ్వర్యంలో పరిష్కారవేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోరమ్ చైర్మెన్ గోపాలకృష్ణ, ఎఇ లంక కృష్ణారావు, మెంబరు జితేందర్, అడ్వకేట్ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు లోఓల్టేజి సమస్యలు, నూతన మీటర్ల ఏర్పాటు, పలు మీటర్ల మరమ్మతులు తదితర సమస్యలపై పిర్యాదులను అందజేశారు. ఆంధ్రాలో ఆక్వా చెరువులకు సబ్సిడీపై ఇస్తున్న విద్యుతఖ్ రాయితీ విధానాన్ని యానాంలో సైతం అమలు చేయాలని పలువురు ఆక్వా రైతులు కోరారు. సుమారు 20 వరకు పిర్యాదులు రాగా 4 కేసులను నమోదుచేశారు. ఫిర్యాదులపై 15 రోజుల్లో చర్యలు తీసుకుని పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు.



దాహార్తిని తీర్చుకుంటున్న మహిళలు

చలి వేంద్రాల ఏర్పాటు

వేసవిలో ప్రజలు దాహార్తిని తీర్చేందుకు ఓల్డ్ ఏజ్ హెూం వ్యవస్థాపకులు మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. మంగళవారం కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, కురసం పేట,జిప్మర్ సెంటర్లలో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటుచేసి వాహన దారులకు, పాదాచారులకు,స్కూల్ పిల్లలకు మజ్జిగ పంపిణీ చేశారు.

వైల్డ్‌గా మీ కోసం వస్తూనే ఉంటా

- హీరో అక్కినేని అఖిల్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

అభిమానులు తన మీద పెట్టిన బరువును మోస్తూనే ఎప్పటికప్పుడు వారి ముందుకు వైల్డ్‌గా వస్తూనే ఉంటానని హీరో అక్కినేని అఖిల్ అన్నారు. కాకినాడలో ఏజెంట్ మూవీ ట్రైలర్ లాంచ్ వేడుకను శ్రేయస్ మీడియా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సినీ ఆటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు, నిర్మాత సుంకర అనిల్, హీరో అక్కినేని అఖిల్, హీరోయిన్ సాక్షి విద్య పాల్గొన్నారు. నిర్మాత సుంకర అనిల్ మాట్లాడుతూ అఖిల్‌తో సినిమా పెద్దగానే చేయాలనుకున్నానని, బడ్జెట్ విషయంలో రాజీ పడకుండా పని చేసినట్టు చెప్పారు. ఏప్రిల్ 28న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుందన హీరో అఖిల్ ప్రకటించారు.



ట్రైలర్ లాంఛింగ్‌లో పాల్గొన్న అక్కినేని అఖిల్, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్‌జెడి నాగమణి

కెజిబివి పాఠశాల్లో ఆర్‌జెడి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - శంఖవరం (అన్నవరం)

శంఖవరంలో ఉన్న కస్తూరిబా గాంధీ ఉన్నత పాఠశాలను విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ నాగమణి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు పాఠశాల సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా విద్యార్థుల్లో ఈ వేసవి సెలవుల్లో తమ ఇళ్ల వద్ద ఏ విధంగా ఉండాలి భద్రత నియమాలు ఏ విధంగా పాటించాలన్న విషయాలపై వివరించారు. క్రమశిక్షణతో ఉండి పెద్దలకష్టం అర్థం చేసుకుని విద్యార్థులు తమ భవిష్యత్తుని తీర్చి దిద్దుకోవాలని వివరించారు. అనంతరం విద్యార్థులకు అందించే ట్యాబ్‌లు ఏ విధంగా పనిచేస్తున్నాయని తెలుసుకున్నారు 2023 అకడమిక్ సంవత్సరంలో ఆరో తరగతి, ఇంటర్‌లో ప్రవేశ విద్యార్థులు గురించి ఆరా తీశారు. తొలుత విద్యార్థులతో కలిసి పాఠశాలలో వండిన భోజనాలు రుచి చూసి సంతప్తి వ్యక్తం చేశారు కార్యక్ర మంలో జిసిడిఒ ఉమామహేశ్వరి, ఎంఇఒ వెంకట రమణ, ఎపిమోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, కెజిబివి ప్రిన్సిపాల్ బి.బాలమణి, సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్ కార్డులు పోయాయని కూలీల మొర

ప్రజాశక్తి - తాళ్లరేవు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల జాబ్ కార్డులు స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ తప్పిదం వల్ల జాబ్ కార్డులు కోల్పోయామని కూలీలు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా జార్జిపేటలో సర్పంచ్ పేర్ని ఆదినారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పలువురు స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ సి.హెచ్.రాజేశ్వరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఉపాధి పని లేక కుటుంబాలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని పలువురు కూలీలు వాపోయారు.

దీనిపై ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ అన్నపూర్ణ వివరణ కోరగా 2022 డిసెంబర్‌లో ఉపాధి కూలీల అన్ని జాబ్ కార్డులను ఆధార్ అనుసంధానం చేసే సమయంలో ఉపాధి పనికి వచ్చే కూలీలు, రాని కూలీల పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారను. ఆ సమయంలో కొందరు పనికి వచ్చే ఉపాధి కూలీల పేర్లు పొరపాటుగా ఆన్‌లైన్‌లో తొలగించబడ్డాయన్నారు. దీనికి సంబంధించి జార్జిపేటలో 16, ఇంజరంలో 20, కోరంగిలో 18 ఇతర ప్రాంతాల్లోనూ కలిపి మండల వ్యాప్తంగా సుమారు 80 జాబ్ కార్డులు ఈ విధంగా తొలగించబడ్డాయని ఆమె తెలిపారు. అయితే జాబ్ కార్డులు కోల్పోయిన కూలీల వివరాలను మళ్లీ తిరిగి ఆన్‌లైన్ పొందుపరిచామని, త్వరలోనే కూలీలకు జాబ్ కార్డులు అందిస్తామని అన్నపూర్ణ వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు మాట్లాడుతూ పొరపాటున సాఫ్ట్‌వేర్ లో తొలగించబడిన కూలీలకు వెంటనే జాబ్ కార్డులు ఇచ్చి వారందరికీ పని కల్పించాలని డిమాండ్ చేశారు.



జార్జి పేట గ్రామసభలో ఫీల్డ్ అసిస్టెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఉపాధి కూలీలు

ఆకట్టుకున్న అంబేద్కర్ కళా రూపాలు

ప్రజాశక్తి - సామర్లకోట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక సామర్లకోట పూర్ణ కళ్యాణ మండపంలో హైదరాబాద్‌కు చెందిన అభ్యు దయ ఆర్ట్స్ క్రియేషన్స్ కళాకారులు అంబేద్కర్ జీవిత చరిత్రను కళ్ళకు కట్టినట్లు చూపించే సంఘం శరణం గచ్ఛామి" అనే కథా రూపకం ప్రదర్శిస్తున్నారు. సామర్లకోట ట్రాన్స్కో ఎఇ పి.రమేష్ కుమార్, కౌన్సిలర్ నేతల హరి బాబుల ఆధ్వర్యంలో ప్రదర్శించిన కార్యక్ర మంలో పట్టణ పరిధిలోని ప్రజా నాట్యమండలి, సిపిఐ నాయకులు, అధిక సంఖ్యలో అంబేద్కర్ సంఘ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. అంబేద్కర్ జీవిత చరిత్ర, రాజ్యాంగ రచన విషయాలను రెండున్న గంటల పాటు కళ్ళకు కట్టినట్లు కళాకారులు ప్రదర్శించారు.



'సంఘం శరణం గచ్ఛామి' కథా రూపంలో ఓ సన్నివేశం

అగ్ని ప్రమాదాల నివారణపై డెమో

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం అగ్నిమాపక కేంద్రం ఎడిఎఫ్ఓ ఎం శ్రీహరి జగన్నాథ్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుమల ఏజెన్సీ పెట్రోల్ బంకు వద్ద, ఏడిబి రోడ్డు లోని పరిశ్రమల వద్ద అగ్ని ప్రమాదాల నివారణపై డెమోతో కార్మికులకు, ప్రజలకు అవగాహన కల్పించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఎల్ఎఫ్‌లు పి ఆర్ ఆర్ ప్రసాద్, జి దుర్గాప్రసాద్, డిఒపి ఎస్.అప్పన్న, ఎఫ్ఎం లు ఎండి యాకూబ్, జి చిరంజీవి, ఎం రాజు పాల్గొన్నారు.

వృద్ధులకు చీరల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం రాయభూపాలపట్నంలో ఆ గ్రామానికి చెందిన ఆర్.బి పట్నం యూత్ ఆధ్వర్యంలో మంగళవారం వద్ద మహిళలకు చీరలు పంపిణీ చేశారు కార్యక్రమంలో యూత్ సభ్యులు సిద్దు,నీతి పూడి సురేష్,వడ్లపాటి నవీన్,శివ పాల్గొన్నారు.

పాశర్లపూడిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షుడు యువివి.సత్య నారాయణ మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతు దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలు ద్వారా విక్రయించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిఇఒ వై.ఎ.సుబ్బారావు, అగ్రికల్చర్ టెక్నికల్ అసిస్టెంట్లు ఉదయ్, వై.వికాస్, కె.నరేష్, బి.సుబ్రహ్మణ్యం, రైతులు, బొరుసు వెంకటేశ్వరరావు ,వాసంశెట్టి సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న సొసైటీ అధ్యక్షులు

టిడిపి హయాంలోనే దళితుల అభివృద్ధి

ప్రజాశక్తి-అమలాపురం

దళితుల అభివృద్ధి టిడిపి హయాంలోనే జరిగిందని అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ జియం హరీష్ బాలయోగి అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దళితులపై ఎలాంటి వాఖ్యలు చేయలేదని, అలా చేసినట్టు 24 గంటల్లో నిరూపించాలని లేని పక్షంలో రాజీనామాలు చేసి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయేల్‌లకు హరీష్ సవాల్ విసిరారు. వారి వైఖరిని నిరసిస్తూ మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, ముక్తేశ్వరం సెంటర్‌లో హరీష్ బాలయోగి ధర్నా నిర్వహించారు. అనంతరం పోలీసులకు తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నామన రాంబాబు, మోకా ఆనంద సాగర్, చిట్టూరి శ్రీను, నేదునూరి వీర్రాజు, కుడుపూడి బుజ్జి, మందపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాగి జావతో విద్యార్థుల ఆరోగ్యానికి మేలు

ప్రజాశక్తి - ఆలమూరు

రాగిజావతో విద్యార్థుల ఆరోగ్యానికి మేలు కలుగుతుందని ఎంఇఒ మురళి సత్యనారాయణ అన్నారు. మండల విద్యా వనరుల శాఖ కార్యాలయంలో పాఠశాలల హెచ్ఎం లకు మంగళ వారం రాగిపిండి, బెల్లం పొడిని ఆయన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం క్రమం తప్పకుండా ఈ జావాను తయారుచేసి తగిన మోతాదులో ఇవ్వాలన్నారు. వారికి అందజేసిన విధానాన్ని ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అనంతరం విద్యార్థుల హాజరు ప్రకారం ప్రతి పాఠశాలకు తగినంత రాగి పిండిని, బెల్లం పొడిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక సంగమేశ్వర కాలనీలోని ఎంపిపి పాఠశాల్లో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు రాగిజావను అందించేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్ మంగళవారం గ్లాసులు పంపిణీ చేశారు. మండపేట మండలంలో 68 ప్రభుత్వ పాఠశాలలకుగాను 7712 మంది విద్యార్థులకు గ్లాసులు పంపిణీ చేసినట్లు ఎంఇఒ నాయుడు రామచంద్ర తెలిపారు.



ఆలమూరులో రాగిపిండి అందజేస్తున్న ఎంఇఒ

అండర్ డ్రైయినేజీ వ్యవస్థ ఏర్పాటుకు డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఈదరపల్లి గ్రామానికి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అమలాపురం అసెంబ్లీ టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఈదరపల్లిలో ఆయన అధ్యక్షతన జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారున. అనంతరం ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచెట్టి చంద్రమౌళి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు బడుగు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రజాసంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. జిల్లా పలుచోట్ల గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.

ఆత్రేయపురం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మర్లపాలెం గ్రామంలో గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న సత్య నారాయణరెడ్డిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల సాయం అందజేశారు. **మండపేట** ఏడిదలో గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం ఆధ్వర్యంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న పథకాలను వివరించారు. **అమలాపురంరూరల్** తాండవపల్లి సర్పంచ్ గంగుమళ్ళ ఏసుబాబు ఆధ్వర్యంలో గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్ గ్రామంలోని ప్రజలకు అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు.

వారం రోజుల్లో అంబేద్కర్ విగ్రహాలను తిరిగి ప్రతిష్టించాలి

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో పలుచోట్ల తొలగించిన అంబేద్కర్ విగ్రహాలను వారంరోజుల్లో పున:ప్రతిష్ట చేయాలని దళిత ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. అంబేద్కర్ విగ్రహాలపై దౌర్జన్యానికి నిరసిస్తూ కామన గురువు మెండు వారి పేటలో మంగళవారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన సభ నిర్వహించారు. దళిత ఐక్యవేదిక చైర్మన్ డిబి.లోక్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ కామన గురువు పంచాయతీ సిద్ధార్థ నగర్ లో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని దౌర్జన్యంగా తొలగించిన పోలీస్ రెవెన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకొని, వారం రోజుల్లో తొలగించిన చోటే అంబేద్కర్ విగ్రహాన్ని, అదే రోజు తొలగించిన ఐదు అంబేద్కర్ విగ్రహాలను ప్రభుత్వమే పునప్రతిష్ట చేయాలన్నారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు పందిరి శ్రీహరి, గెడ్డం సంపద రావు, దళిత ప్రజా సంఘాల నాయకులు జంగా బాబురావు, ఇసుకపట్ల రఘుబాబు, రేవు తిరుపతిరావు, బొంతు రమణ, మెండు రమేష్ బాబు, సర్పంచ్ నక్క అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.